


# నవభూమి

## నల్లగొండ

### అనుబంధం

20 సెప్టెంబర్,2024 శుక్రవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## రుణమాఫీ రుణం తీసుకున్న

# రైతులందరికీ ఇవ్వాలి




**హుజూర్ నగర్ నవభూమి ప్రతినిధి** రుణమాఫీ కానీ రైతుల కొరకు,ప్రజా భవన్ ముట్టడికి బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు,, హైద్రాబాద్ వెళుతున్న,హుజూర్ నగర్ మండల రైతులను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి సయ్యద్ అబ్దుల్ నభి మాట్లాడుతూ రుణమాఫీ రాష్ట్ర వ్యాప్తంగా సగం మంది, రైతులకు చేసి సగం మందికి, మాఫీ చేయక పోవటం దారుణం అన్నారు ఎన్నికల ముందు,, ఋణం తీసుకున్న ప్రతి రైతుకు 2 లక్షల మాఫీ అని చెప్పి ఇప్పుడు కుటుంబానికి,,2 లక్షలు అంటున్నారు అది కూడా ప్రతి గ్రామంలో,, సగం కుటుంబాలకు,,అందలేదు..రేషన్ కార్డు ఆధారం చేసుకోవటం లేదని చెపుతూనే రేషన్ కార్డు లేని వారికీ 20000 రూపాయలు ఋణం ఉన్న మాఫీ కాలేదన్నారు వ్యవసాయ పరపతి, సంఘాల చుట్టూ,,, జాతీయ బ్యాంకు ల చుట్టూ,, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ రుణమాఫీ కొరకు,,రైతులు,,తిరగడమే కానీ, ప్రయోజనం మాత్రం కనపడుటలేదు. కేసీఆర్ ప్రభుత్వం 1లక్ష రూపాయలు,, మాఫీ చేస్తేనే,, 19000 కోట్లతో ,మాఫీ చేశారు..ఇప్పుడు 2లక్షలు రుణమాఫీ అన్నా 18000కోట్లు ,మాత్రమే ఇచ్చారు... రుణమాఫీ పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి తో లేదు అన్నారు ఒక ప్రక్క భారీ వర్షాల కారణంగా రైతులకు,, భారీ నష్టం జరిగింది..కాలువ గండ్లు పడి,, 15 రోజులు ఐనా ప్రతిపక్షంగా , రైతుల పక్షాన మేము ప్రభుత్వం దృష్టికి తెచ్చిన తరువాతనే,,యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని రిపేర్లు చేసినారు..ఇదే పని లి10లి లిరోజులలి క్రితం చేసి ఉంటే,, కాలువ నీటి మీదనే ఆధారపడిన పొలాలకు,, చాలా ప్రయోజనం ఉండేది అన్నారు వానాకాలం సీజన్ పూర్తి కావచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదు.. కనీసం,, మీరు చేస్తానన్న,, రుణమాఫీ ఐనా సక్రమంగా ,,చేసి,, రైతు కుటుంబాలలో,, అత్మ స్థైర్యం నింపాలని,, డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రైతులు అన్నెం కొండారెడ్డి షేక్ అలి నందిరెడ్డి సైదిరెడ్డి మాదుగుల పరశురామ్ వీరమల్ల సుందరయ్య కర్నాటి శ్రీనివాస్ రెడ్డి సామల బ్రహ్మారెడ్డి వెంకటేశ్వర్లు, సైదులు,నాగులు తదితరులు పాల్గొన్నారు..

# షోకాజ్ నోటీసులు





## స్థానిక ఎన్నికలు

# ఇప్పట్లో లేనట్టేనా..!




**నాంపల్లి, నవభూమి** గడువు తీరిన గ్రామ పంచాయతీ పాలకవర్గాల ఎన్నికలకు మరికొంత కాలం వేచిచూడక తప్పేలా లేదు.'రాబోయే మూడు, నాలుగు నెలల్లో బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం పీసీసీ అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ సభలో పేర్కొన్నారు.' దీంతో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడొస్తుందా అని ఆతృతగా ఎదురు చూస్తున్న ఆశావహుల ప్రయత్నాలపై నీళ్లు చల్లినట్లయింది. గత ఎనిమిది నెలలుగా ప్రజలతో మమేకమై స్థానిక ఎన్నికల్లో పోటీచేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న వీరి కథ మళ్లీ మొదటికొచ్చినట్లయింది. రిజర్వేషన్లపై ఆసక్తి..కులగణన ద్వారా రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు, గ్రామాలస్థాయి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభాపై లెక్కలు తీసి రిజర్వేషన్ల నిర్ధారణ అనేది సుదీర్ఘ కసరత్తుతోపాటు చాలా రోజులు పట్టనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ 2025లోనే జరిగేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీసీ కులగణనపై సీఎం ప్రకటన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ నేపథ్యంలో గత ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 'పంచాయతీ రాజ్ చట్టం-2018' అమలుపై సందిగ్ధం నెలకొంది.ఒక వేళ చట్టంలో మార్పులు చేస్తే జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ సామాజిక వర్గాల కు రిజర్వేషన్లు కేటాయించే అవకాశముందనే చర్చ రాజ కీయ వర్గాల్లో విస్తృతంగా సాగుతోంది. ఇదే జరిగితే పాత రిజర్వేషన్ల ప్రాతిపదికన గత ఎనిమిది నెలలుగా ఎదురు చూస్తున్న ఆశావహుల ఆలోచనలు తారుమారయ్యే అవకాశం ఉండటంతో స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ఆసక్తి నెలకొంది.ఓటరు జాబితా ప్రచురణతో..గత ఫిబ్రవరి 1న పంచాయతీ పదవీకాలం ముగిసింది. ఆ సమయంలో ఈసీ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎన్నికల సామగ్రి సిద్ధం చేశారు. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికలు రావడంతో పంచాయతీ ఎన్నికలు జూన్‌లో నిర్వహిస్తారని అంతా భావించారు. కానీ బీసీ రిజర్వేషన్ల విషయం తేలకపోవడం, కులగణన డిమాండ్ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలు మరింత ఆలస్య మయ్యాయి. ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం ఓ అడుగు ముందుకేసి సెప్టెంబరు 28 వరకు తుది ఓటరు జాబితా ప్రచురణ, ఇతరత్రా పనులు ముగించాలని జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించింది. దీంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతోందనే సంకేతాలు రావడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. ఇటీవలి సీఎం ప్రకటనతో వచ్చే కొత్త సంవత్సరంలోనే స్థానిక పోరు ఉంటుందనే చర్చ జోరందుకుంది.



## గరిడేపల్లి సెక్టర్ లెవెల్ జాతీయ పోషణ్ మా సెలబ్రేషన్



**గరిడేపల్లి-నవభూమి:** మండల కేంద్రంలోని గరిడేపల్లి ఒకటవ అంగన్వాడి సెంటర్ పరిధిలో జాతీయ పోషణ మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అనుబంధ పోషకాహారం మరియు అంగన్వాడీ సెంటర్లో నిర్వహించిన పూర్వప్రాథమిక విద్యా కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. వీటివలన పిల్లలు యొక్క మేధోశక్తి చాలా చక్కగా డెవలప్ అవుతుందని కలెక్టర్ గారు అంగన్వాడీ కార్యక్రమాల గురించి వివరించడం జరిగినది. గర్భవతులు మంచి ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యవంతంగా పుడతారని అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తల సేవలను ఉపయోగించుకోవాలని కలెక్టర్ గారు ఇక్కడికి వచ్చిన గర్భిణీలకు బాలింతలకు తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారి చేతుల మీదగా సామూహిక అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %వీ=ా దీ%. కవిత, %వీుణూ% ఆర్.సరోజ,%జణూూ =%. వెంకటలక్ష్మి, డాక్టర్ నరేష్, ఎంఈఓ చత్ర నాయక్, గరిడేపల్లి సూపర్వైజర్ %ూ%. రేవతి,కె వి కె శాస్త్రవేత్త సునందిని, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ రాజేష్ అంగన్వాడీ టీచర్స్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఒక పంచాయతీ ఓటర్లు మరో పంచాయతీలో ఉండకుండా చూడాలి

### పార్టీల నాయకులు

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 19:-** గ్రామపంచాయతీ వారిగా ఓటర్ల జాబితా ఉండాలని, కొంత మంది ఓటర్లు ఆయా పంచాయతీల్లో విడి పోయారని రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు 2024 నిర్వహించుటకు ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాపైన మిర్యాలగూడ మండల స్థాయి జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. కొంత మంది నాయకులు మాట్లాడగా ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ సమాధానమిస్తూ ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలిపిందుకు సమావేశం నిర్వహించామన్నారు. సమావేశంలో ఓటర్ల జాబితా పైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 9న మధ్యాహ్నం వరకు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి, తనకు గాని దరఖాస్తు సమర్పించాలని కోరారు. స్వీకరించిన అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి ఈ నెల 26న పరిష్కారం చేస్తారని ఈ నెల 28న గ్రామపంచాయతీ ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తారన్నారు. సమావేశంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి ఎం. రవినాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, బిజెపి మండల అధ్యక్షుడు పులి విద్యాసాగర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె. బసవయ్యగౌడ్, మాజీ ఎంపిపి ఎస్కే జిందా, మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్ పాల్గొన్నారు



### మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీలకు

# షోకాస్ నోటీసులు

**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండలం కార్యాలయాలలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.గురువారం మండలంలోని తహసీల్దార్, ఎంపీడీఓ,గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఆకస్మికంగా కలెక్టర్ సందర్శించారు. సర్వేను జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. భూసంబంధ సమస్యలపై వస్తున్న దరఖాస్తులను వాటి పరిష్కారాన్ని కలెక్టర్ తాసిల్దార్ కవిత ని అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు, పన్ను వసూళ్ల రికార్డ్స్ సరిగా లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు .వసూలు చేసిన పన్ను సరిగా జమచేయలేదని , ఖర్చులను ప్రత్యేక అధికారి అనుమతి లేకుండా ఖర్చు చేశారని, వాటికి సంబంధించిన బిల్లులు లేకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ , ఎంపిఓ పర్యవేక్షణ సరిగా లేకపోవడంపై కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ సరోజ కు, ఎంపీఓ షేక్ మౌలాన కు, పంచాయతీ సెక్రటరీ (కోత్త-పాత) జి.నాగేశ్వర రావు,పి. సురేష్ లకు, షోకాజు నోటీసు జారీ చేసి విచారణ జరిపించాల్సిందిగా డిపిఓకు ఆదేశించారు. యంపిడిఓ కార్యాలయంలో జరుగుతున్న ఓటరు జాబితా లో అభ్యంతరాలు మార్పు, చేర్పులు



తదితర అంశాలపై గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహిస్తున్న మండల స్థాయి సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 13న ప్రచరించబడిన ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యదర్శికి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. 28వ తేదీన ఓటరు జాబితాను అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నారాయణరెడ్డి తాసిల్దారు కవిత ఎంపీడీవో సరోజ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయం, రహదారుల్లో జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**మిర్యాలగూడ, నవభూమి,** రానున్న కాలంలో జిల్లాను వ్యవసాయం, రహదారుల అభివృద్ధిలో జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని రోడ్లు భవనాలశాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడలో రూ.180కోట్లతో నార్కెట్‌పల్లి-అద్దంకి రహదారిపై నాలుగు చోట్ల నిర్మించనున్న వెహికిల్ అండర్ పాస్‌లకు రామచంద్రగూడెం వై-జంక్షన్ వద్ద భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. రూ.3వేల కోట్లతో శ్రీశైలం సొరంగమార్గం పనులు పూర్తి చేయడంతో పాటు గంధమళ్ల, బస్వాపూర్ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి అదనంగా నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరిందిస్తామన్నారు. ఈ నెల 20న ఉప ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రితో కలిసి ఎస్‌ఎల్‌బీసీని సందర్శిస్తారని అన్నారు. వచ్చే కేబినెట్ సమావేశంలో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై సీఎం, సంబంధిత మంత్రిత్వశాఖ, నిపుణులతో చర్చించనున్నట్టు తెలిపారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని రూ.2వేల కోట్లతో ఆరు లేన్లుగా విస్తరణ పనులకు ఈ నెల 24న టెండర్లు పిలవనున్నట్టు తెలిపారు. ఈ పనులను నవంబరులో ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లాలో డబుల్‌రోడ్ల నిర్మాణంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. దామరచర్ల యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ నాలుగేళ్ల క్రితమే పూర్తి కావల్సివుండగా, గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 2025 ఏప్రిల్ నాటికి అన్ని యూనిట్లలో ఉత్పత్తి ప్రారంభిస్తారని చెప్పారు. ఆసియాలో అతిపెద్ద రైస్ ఇండస్ట్రీ, వ్యాపార కేంద్రంగా పేరొందిన మిర్యాలగూడలో బైపాస్ ఎక్స్ రోడ్ల వద్ద తరచూ ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని అన్నారు. పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు రామచంద్రగూడెం వై-జంక్షన్, నందిపాడు ఎక్స్ రోడ్డు, చింతపల్లి రోడ్డు, ఈదులగూడెం చౌరస్తా వద్ద వెహికిల్ అండర్ పాస్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. ఎంపీ రఘువీర్ చొరవతో రూ.320కోట్లతో అమృత్ పథకం కింద అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, 20 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. పట్టణంలో రూ.10కోట్లతో యువత కోసం స్కిల్ డెవల్‌పమెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం మాటలు చెబితే మేం చేసి చూపిస్తామన్నారు. వరదబాధితుల సహాయార్థం మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30టన్నుల బియ్యాన్ని సేకరించి పంపడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు గౌరు శ్రీనివాస్, కర్నాటి రమేష్, రేపాల మధుసూదన్, బాబ్జి, ధనం మల్లయ్యలను మంత్రి అభినందించారు. కమీషన్లకు, అవినీతికి అలవాటుపడ్డ మిర్యాలగూడ బీఆర్ఎస్ నాయకుడు ఎన్నికల ముందు దమ్ముంటే పోటీ చేసి గెలవాని సవాల్ విసిరాడని, బీఎల్‌ఆర్ మాతృమూర్తి మరణించి వారం రోజులు ఇంటికే పరిమితమైతే ప్రజలు 50 వేలకు పైగా మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించి సదరు నాయకుడి బుద్ధి చెప్పారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, నల్లగొండ మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, ఈఎన్‌సీ మధుసూధన్‌రెడ్డి, క్యాబ్ హైవేస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్అండ్‌బీ ఎస్‌ఈ సత్యనారాణరెడ్డి, తహసీల్దార్ హరిబాబు, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, తమ్మడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎలా అభివృద్ధి చేస్తానో చూడు : ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మాజీ ఎమ్మెల్యే ఎన్నికల ముందు హడావుడిగా కొబ్బరికాయలు కొట్టి పనులు చేయకుండా వదిలేశారని, చేసిన సగం పనులకు బిల్లులు ఇప్పించలేకపోయారని, ప్రమాదాల్లో మనుషులు చనిపోతున్నా పట్టించుకోలేదని బీఎల్‌ఆర్ అన్నారు. తాను మంత్రి, ఎంపీల సహకారంతో అండర్‌పాసల నిర్మాణానికి రూ.180కోట్లు మంజూరు చేయించానని, ఇది ఆరంభం మాత్రమే అని, నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేస్తానో చూడాలని బీఎల్‌ఆర్ సవాల్ విసిరారు.



# ఘనంగా రక్తదాన శిబిరం





**భువనగిరి:–నవభూమి:** ప్రధాని జన్మదినోత్సవంలో భాగంగా గురువారం పట్టణంలో భాజపా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కారణజన్ముడైన నరేంద్ర మోడీ దేశానికి అందిస్తున్న సేవలను గుర్తించి జాతీయ పార్టీ పిలుపుమేరకు పక్షం రోజులపాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నరేంద్ర మోడీ పాలనలో దేశం ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుందన్నారు. రక్తదాన శిబిరం నిర్వహించడం వల్ల ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసిన వారు అవుతామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, పాదరాజు ఉమా శంకర్, జెన్నేపల్లి శ్యాంసుందర్ రెడ్డి, జనగాం నరసింహ చారి, పట్నం కపిల్, పట్టణాధ్యక్షుడు రత్నపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.ఘనంగా మీలాద్ ఉన్ నబి వేడుకలు ఈరోజు భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పుర మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన ప్రసంగించుకుని మిలాద్ ఉన్నబి సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది . యొక్క ర్యాలీ జలీల్ పుర మజీద్ నుండి ప్రారంభమై సమద్ చౌరస్తా కుమ్మరివాడ నల్గొండ రోడ్డు మీదుగా మతపరమైన గీతాలపన జెండాలతో జలీల్ పురా మసీదు వరకూ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవులకి శాంతి సందేశానిచ్చారు శాంతి తోనే అభివృద్ధి సాధ్యమని ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకతీతంగా కలిసిమెలిసి జీవించాలని ప్రవక్త సూత్రాలను అందించారు. ప్రతి పౌరుడు మహమ్మద్ ప్రవక్త నేర్పిన మాటలు నడిచి మతాలకతీతంగా కలిసిమెలిసి జీవించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి, కృపాలక సంఘం చైర్మన్ పోతాంశెట్టి వెంకటేష్, ప్రమోద్ కుమార్ భరే జహంగీర్, కాజాం అహ్మద్, గప్పుర్ చౌదరి, ముస్తఫా ఖాద్రి, అమీరుద్దీన్, షకీల్, అజీముద్దీన్, సలహా ఉద్దీన్, వాలిబాబా, సుజావుదిన్, రహీముద్దిన్, సాథక్ అలి, తదితరుల



పాల్గొన్నారు.సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి సాధారణ ప్రసవాల పట్ల ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే వైద్యాధికారులకు సూచించారు.గురువారం నాడు జిల్లా కలెక్టర్ బొమ్మలరామారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పేషంట్లకు అందుతున్న వైద్య సేవలను, మందుల స్టాక్ వివరాలను, రిజిస్టర్లను పరిశీలించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అందుకోసం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట ఇంటింటి జర సర్వే చేపట్టాలని ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సుమలతకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో రైతు రుణమాఫీ వివరాలను పరిహాలించారు.వెంట తహసీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఉన్నారు.

## మేకల రాజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### కాంగ్రెస్ యువ నాయకుడు దొంగరి గోపికృష్ణ



**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 19( నవభూమి)** పెన్ పహాడ్ మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన మేకల రాజయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మరణించాడు. గురువారం మృతుని కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపికృష్ణ తన వంతుగా పదివేల రూపాయలు సహాయము అందజేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట సుధాకర్, శ్రీను, నాగభూషణం, దుర్గయ్య, రవి, జానకి రాములు, కుమారులు సైదులు, వీరయ్య, మేకల సక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభవన్ ముట్టడికి వెళ్లకుండా ముందస్తు ముగ్గురి అరెస్టు

**మిర్యాలగూడ సెప్టెంబర్ 19:–** బేషరతుగా ఋణమాఫీ చేయాలని కొన్ని సంఘాలు చలో ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీ.వెంకటేశ్వర్లు, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావులను గురువారం తెల్లవారుజామున అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారు మాట్లాడుతూ రైతుల రుణమాఫీ విషయంలో ప్రజా భవన్ కు కొన్ని పార్టీలు స్వచ్ఛంద సంస్థలు వారు పిలుపునివ్వడం జరిగిందని ఆ ముట్టడికి పోకుండా ముందస్తుగా తమను అక్రమంగా అరెస్టు చేశారని వారు ఆరూపించారు. సిపిఐ సిపిఎం పార్టీలు ముట్టడికి పిలుపునివ్వలేదు. అయినా అక్రమంగా అరెస్టు చేసినందుకు బాధ లేదుగానీ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాకపోవడం చాలా బాధాకరంగా ఉందని వారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అందరూ రుణాలు తీసుకోండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని వారు అనడం అందరికి తెలిసిన విషయమేనన్నారు. ఇవాళ రుణమాఫీ విషయంలో తీసుకున్న డేట్ గాని రెన్యువల్ చేసుకున్న డేటు గాని కటాఫ్ డేట్లు పెట్టడం సరైన విధానం కాదన్నారు. 2015 నుండి 2024 జనవరి చివరి వరకు రైతులు తీసుకున్న పంట రుణాలను బేషరతుగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని వారన్నారు. గ్రామాలలో వందల సంఖ్యలో రైతులు రుణాలు తీసుకుంటే ఇప్పటివరకు పదుల సంఖ్యలలో మాఫీ చేశారన్నారు.




### క్రికెట్ అండర్-19 ఎంపికల్లో

# అవకతవకలు

**ఉప్పల్–నవభూమి:** హైదరాబాద్ క్రికెట్ సంఘం(హెచ్‌సీఏ) చేపట్టిన అండర్–19 సెలక్షన్‌లో అవకతవకలు జరిగాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు.ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్టుగా చెప్పారు. బుధవారం ఎంపీ అండర్–19 విషయమై ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ క్రికెట్ స్టేడియానికి వచ్చారు. హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. హెచ్‌సీఏలో అధ్యక్ష, కార్యదర్శులే చాలా కీలకమన్నారు.కానీ హెచ్‌సీఏ అధ్యక్షుడు ఒక పొలిటికల్ అపాయింటీగా ఉండి, హెచ్‌సీఏను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. హెచ్‌సీఏను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. కనీసం ఆరు నెలలుగా అఫెక్స్ కమిటీ సమావేశాన్ని కూడా నిర్వహించడం లేదనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. హెచ్‌సీఏ కార్యదర్శి దేవరాజు, ఇతర సభ్యులను కలిసి పలు విషయాలపై మాట్లాడినట్టుగా తెలిపారు.ఏ ప్రాతిపాదికన సెలక్షన్ చేశారు, ఎంపికైన క్రీడాకారుల జాబితా, 2023–24, 2024–25లలోని టోర్నీలలో వారు చూపిన ప్రతిభకు సంబంధించిన వివరాలను అడిగినట్టుగా తెలిపారు. రెండున్నర గంటల పాటు చర్చించినట్టుగా చెప్పారు. సెలక్టర్లతో కూడా మాట్లాడానని తెలిపారు. ఏడాది కాలంగా జస్టిస్ కమిటీ పేరునే హెచ్‌సీఏ వాడుకుంటుందనే విషయం నాగేశ్వరరావుతో మాట్లాడిన తర్వాత తేలిందన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## గడ్డం యాదయ్య కుటుంబానికి అండగా ఉంటాం

## అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 19** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం పోచంపల్లి అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో నల్గొండ జిల్లాలోని దేవరకొండ పోచంపల్లి అర్బన్ బ్యాంక్ శాఖలో ఏటీఎం సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న గడ్డం యాదయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ తో పాటు పాలకవర్గం, వివిధ శాఖల మేనేజర్ల అంతా కలిసి సుమారు 77 వేల రూపాయల చందాలు పోగుచేసి వారి కుటుంబ సభ్యులకు చైర్మన్ చేతుల మీదుగా అట్టి ఫిక్స్డ్ బాండ్లని అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఉద్యోగి కుటుంబానికి తమ వంతు అండగా ఉంటామని ఆయన తెలిపారు. వీరితో పాటు బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ , సంబంధిత శాఖ మేనేజర్లు ఉన్నారు.

# ప్రజాభవన్ ముట్టడికి వెళ్లకుండా ముందస్తు ముగ్గురి అరెస్టు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 19:-** బేషరతుగా ఋణమాఫీ చేయాలని కొన్ని సంఘాలు చలో ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీ.వెంకటేశ్వర్లు, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావులను గురువారం తెల్లవారుజామున అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారు మాట్లాడుతూ రైతుల రుణమాఫీ విషయంలో ప్రజా భవన్ కు కొన్ని పార్టీలు స్వచ్ఛంద సంస్థలు వారు పిలుపునివ్వడం జరిగిందని ఆ ముట్టడికి పోకుండా ముందస్తుగా తమను అక్రమంగా అరెస్టు చేశారని వారు ఆరూపించారు. సిపిఐ సిపిఎం పార్టీలు ముట్టడికి పిలుపునివ్వలేదు. అయినా అక్రమంగా అరెస్టు చేసినందుకు బాధ లేదుగానీ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాకపోవడం చాలా బాధాకరంగా ఉందని వారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అందరూ రుణాలు తీసుకోండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని వారు అనడం అందరికి తెలిసిన విషయమేనన్నారు. ఇవాళ రుణమాఫీ విషయంలో తీసుకున్న డేట్ గాని రెన్యువల్ చేసుకున్న డేటు గాని కటాఫ్ డేట్లు పెట్టడం సరైన విధానం కాదన్నారు. 2015 నుండి 2024 జనవరి చివరి వరకు రైతులు తీసుకున్న పంట రుణాలను బేషరతుగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని వారన్నారు. గ్రామాలలో వందల సంఖ్యలో రైతులు రుణాలు తీసుకుంటే ఇప్పటివరకు పదుల సంఖ్యలలో మాఫీ చేశారన్నారు.

# బైక్ ఢీకొని వృద్ధురాలి మృతి

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 19:-** మిర్యాలగూడ మండలం జటావత్ కాంతి(61) జటావత్ తండా అను కూలి, గ్రామం నుండి 6నడుచుకుంటూ తన పొలంకు వెల్తున్న క్రమంలో, అదే గ్రామానికి చెందిన జటావత్ నవీన్ మోటార్ సైకల్ పై మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం వైపు ను%శీ%డి అతని తండాకై వెళ్ళుతూ వేగంగా, నిర్లక్ష్యంగా నడిపి గ్రామ శివారులో కాంతి నకు బలంగా టక్కరు ఇవ్వగా ఆమె తలకు, కాళ్ళకు, చేతికి బలమైన రక్త గాయాలు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆటోలో తరలించగా చికిత్స పొందుతూ నిన్న 5.30 గంటలకు చనిపోయినదని రూరల్ సీఐ ఆన్నారు. మృతురాలు కుమారుడు శ్రీను ఇచ్చిన ఫిర్యాదుపై నవీన్ పై కేసు నమోదు పరచి, పోస్ట్ మార్టం అనంతరం శవాన్ని అప్పగించనైనది. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం కలరని హెడ్ కానిస్టేబుల్ జనకిరాములు తెలిపారు.



# ఆరంభంలోనే అలసత్వం

**చౌటుప్పల -నవభూమి:** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌ల వద్ద జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) నివారణ చర్యలను చేపట్టిన సంగతి తెలిసిందే. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం నుంచి ఏపీలోని నందిగామ వరకు 181.5 కిలోమీటర్ల పరిధిలో ఈ పనులను చేపట్టనున్నారు. ఈ రహదారిపై మొత్తం 17 ప్రాంతాల్లో ఒక ఫ్లైఓవర్, 13 అండర్‌పాస్ వంతెనలు, 10 చోట్ల సర్వీసు రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. వీటి టెండర్‌ను హరియాణాకు చెందిన సంస్థ రూ.282 కోట్లకు దక్కించుకొని చేపడుతుంది. జూన్ 23న చిట్యాలలో అండర్‌పాస్ వంతెనకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. తర్వాత చౌటుప్పల్, చిట్యాలలో అండర్‌పాస్ నిర్మాణ పనులను గుత్తేదారు సంస్థ ప్రారంభించింది. కానీ.. మిగతా చోట్ల ఎక్కడా పనుల జాడే లేదు. ఏడాదిలోపే బ్లాక్‌స్పాట్‌ల వద్ద పనులు పూర్తిచేయాలని ఎన్‌హెచ్ఏఐ, గుత్తేదారు సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే రెండు నెలలు గడిచినా పనుల ప్రారంభంలో వేగవంతం లేదు. ఇక్కడ పనుల ఊసేలేదు..కట్టంగూరు, నకిరేకల్, కేతేపల్లి, సూర్యాపేట, మునగాల, కోదాడ మండలాల్లోని పలు ప్రాంతాల్లో అండర్‌పాస్, సర్వీసు రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నారు. విస్తీర్ణాన్ని బట్టి ఒక్కో అండర్‌పాస్ వంతెనకు రూ.20-40 కోట్లు, ఒక్కో సర్వీసు రోడ్డుకు రూ.3 నుంచి 8 కోట్లు నిధులను కేటాయించారు. ఈ ప్రాంతాల్లో ఎక్కడా ఇంకా పనుల ప్రారంభమే కాలేదు. వర్షాలు తగ్గాక వేగవంతం..ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో పనులకు ఆటంకం కలుగుతుంది. అందుకే



పూర్తిస్థాయిలో గుత్తేదారు సంస్థ ఇంకా పనులను ప్రారంభించలేదు. వానలు తగ్గాక పనులు వేగవంతంగా నడుస్తాయి. చౌటుప్పల్‌లో చెరువు అలుగు పోస్తే రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. అందుకోసం తొలుత చౌటుప్పల్‌లో డ్రైనేజీ, సర్వీసు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలి. అనంతరం అండర్‌పాస్ పనులు ప్రారంభమవుతాయి. నాగేశ్వర్‌రావు, పీడీ, ఎన్‌హెచ్-65 అసలు సమస్యలు ఇక్కడే..చౌటుప్పల్‌లోని తహసీల్ కార్యాలయం దర్గా నుంచి భాస్కర్ థియేటర్ వరకు ఫ్లైఓవర్‌ను నిర్మించనున్నారు. దీనికి కొద్ది దూరం నుంచి వలిగొండ రోడ్డు దాటి పద్మావతి ఫంక్షన్‌హాల్ వరకు అండర్‌పాస్ వంతెనను నిర్మించనున్నారు. ఈ రెండింటికి సుమారు రూ.100కోట్ల వరకు ఖర్చవుతుందని ఎన్‌హెచ్ అధికారులు తెలిపారు. చౌటుప్పల్‌లో జూన్ చివరి వారంలో పనులు ప్రారంభించినా.. వేగంగా అడుగులు పడటం లేదు. ప్రస్తుతం చెట్లు నరికే, వలిగొండ రోడ్డు సమీపంలో డ్రైనేజీ నిర్మాణం, రోడ్డు చదును పనులు మాత్రమే నడుస్తున్నాయి. అండర్‌పాస్ పనులను ప్రారంభించాలంటే మొదట సర్వీసు రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించాలి. జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలను సర్వీసు రోడ్డు నుంచి రాకపోకలు సాగించేలా చూడాలి. ఇక్కడ సర్వీసు రోడ్డు పనులే పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. చిట్యాలలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

## ప్రచారం లేక..

# అటకెక్కిన వినియోగం

**సూర్యాపేట -నవభూమి:** పురపాలికలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు గతేడాది ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆరుచోట్ల స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. వీటిపై సరైన ప్రచారం లేకపోవడంతో ప్రజలు వినియోగించుకోవడం లేదు. రూ.లక్షల నిధులతో ఒక్కో బ్యాంకును ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగం, విక్రయాల నిరోధంపై అధికారులు చర్యలు తీసుకుంటున్నా, ప్రత్యామ్నాయాలపై ప్రజలకు అవగాహన కల్పించలే క పోతున్నారు. దీంతో లక్ష్యం నీరుగారిపోతోంది. ప్రత్యేక దృష్టి అవసరం..వీటిపై ప్రచారం కొరవడటంతో పెద్దగా వినియోగంలో లేదు. ప్రస్తుతం పురపాలికలో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలకు, సమాఖ్య సభ్యుల గృహాల్లోని శుభకార్యాలకు మాత్రమే వీటిని తీసుకెళ్తున్నారు. ప్రజాప్రతినిధులు శుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించి, తమ వార్డుల్లో వాడేలా అవగాహన కల్పించి ప్రోత్సహించాలి. ఎక్కడెక్కడంటే భువనగిరిలో రూ.1.60 లక్షలతో, నల్గొండ, మిర్యాలగూడల్లో రూ.4.60 లక్షలతో ఒక్కోటి, సూర్యాపేటలో రూ.6.34 లక్షలతో రెండు స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. పురపాలికలో పెళ్లిళ్లు, పండగలు, ఇతర కార్యక్రమాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని రూపుమాపేందుకు ఆరు చోట్ల స్టీల్‌బ్యాంకులు ఏర్పాటు చేశారు. ప్రతి స్టీల్ బ్యాంకులో భోజనం ప్లేట్లు, గ్లాసులు, స్వీట్ కప్పులు, చెంచాలు, టిఫిన్ ప్లేట్లు, టీ గ్లాసులు, మొత్తం 26 రకాల పాత్రలు అందుబాటులో ఉంచారు. మెప్మా ఆధ్వర్యంలోని సమాఖ్య సామాజిక సంఘాల భవనాల్లో వీటిని ఉంచారు. వీటి నిర్వహణ మెప్మా ఆధ్వర్యంలోని మహిళా సంఘాలు, ఆర్పీలు చూస్తున్నారు. అవగాహన కల్పిస్తాం..పురపాలికల్లో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకులను ప్రజలు వినియోగించుకొనేలా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన పరుస్తాం. వార్డుల్లో మహిళా సంఘాలతో వినియోగించుకొనేలా చైతన్యం తీసుకొస్తాం. ప్లాస్టిక్ రహిత నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తాం.



# డిజిటల్ పంటల సర్వే పకడ్బందీగా, పారదర్శకంగా చేయాలి

## ఎడిఎ దేవ్ సింగ్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 19:–** డిజిటల్ పంటల సర్వే పకడ్బందీగా పారదర్శకంగా చేయాలని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.దేవ్ సింగ్ కోరారు. గురువారం మిర్యాలగూడ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాన్ఫరెన్ లో ఉన్నతాధికారులు ఈ మేరకు ఆదేశించారని తెలిపారు. రైతు ప్రతి పంట సర్వే నంబర్, సబ్ డివిజన్ వారిగా సేకరించి, ఫొటోగ్రాఫ్ కూడా ఆన్ లైన్ చేయాలని కోరారు. పంటల వల్ల పారదర్శకంగా చేయాలని, దీని వల్ల సమాచారం నిక్షిప్తం అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. సైదానాయక్, ఎఇఓ లున్నారు.

# న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌ను కోరిన వికలాంగులు



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 19:–**తన భూమిని అన్యాయంగా పట్టా చేసుకున్నారని, న్యాయం చేయాలని మందుల అడివమ్మ కోరారు. అంగ వైకల్యంతో మూడు నెలలుగా జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ సూపరిండెంట్, రెవిన్యూ డివిజన్ రాజస్వ మండలాధికారి, మిర్యాలగూడ తహశీల్దార్ లకు ఎన్ని మార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు కి అంగవైకల్యంతో కార్యాలయంలోకి వెళ్లలేక అడివమ్మ కోడలు, మనువడితో దరఖాస్తు చేసుకున్నారు. నాకు తగు న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను పేరు పేరున విన్నవించుకుంటున్నానన్నారు.

# ఆరోగ్యశ్రీపై..సమ్మెట

**రాజాపేట, –నవభూమి:** పదిహేడేళ్లుగా ఎదుగుబొదుగూ లేని వేతనంతో నెట్టుకొస్తున్న ఆరోగ్యమిత్రలు ఈ నెల 18 నుంచి సమ్మెబాట పట్టారు.పనికి తగ్గ వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలనే డిమాండ్లతో పలుమార్లు మంత్రులకు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో సమ్మెకు దిగారు. వీరి సమ్మెతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ సేవలకు విఘాతం ఏర్పడే అవకాశం ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మొత్తం 58 కిపైగా ఆసుపత్రుల్లో వీరి సేవలు అందుతున్నాయి. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 79 మంది ఆరోగ్యమిత్రలుండటం (టీఎల్ మినహా) గమనార్హం.విష జ్వరాలతో విలవిల..ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. డెంగీ, వైరల్ ఫీవర్లు, గన్యా లాంటి రోగాలు పల్లెల్లో సామాన్యులను అతలాకుతలం చేస్తున్నాయి. పేదవర్గాలు ప్రభుత్వ ఆసుపత్రుల బాట పడుతుండగా, కొందరు ప్రైవేటు ఆసుపత్రులు, హైదరాబాద్ లాంటి నగరాలకు పరుగులు తీస్తున్నారు. అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి ఆరోగ్యశ్రీ సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తామని గత నెల 23న హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదు. సుదీర్ఘ కాలంగా తాము చేపడుతున్న సేవలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలి. చాలీచాలని వేతనంతో ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తున్నాం. న్యాయమైన డిమాండ్ల విషయమై గతంలో అనేక పర్యాయాలు ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు సైతం వినతిపత్రాలు అందించాం.

# దూసుకొచ్చిన ప్రమాదం.. యువతి మృతి





**నాగార్జునసాగర్, –నవభూమి:** లారీ అదుపుతప్పి కారు మీదుగా దూసుకు పోవడంతో ఓ యువతి మృతి చెందగా, ఇరువురికి గాయాలైన ఘటన నాగార్జునసాగర్ వద్ద బుధవారం చోటు చేసుకుంది.సాగర్ ఎస్సై సంపత్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల ప్రాంతానికి చెందిన ప్రశాంత్, తనకు కాబోయే భార్య గద్వాల జిల్లా కేటీదొడ్డి మండల పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రావణితో సాగర్‌ను చూడడానికి కారులో వచ్చారు. తిరుగు ప్రయాణంలో దయ్యాలగండి సమీపంలోకి రాగానే, అప్పటికే రోడ్డుపై ఓ కారును వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో ఆ రెండు వాహనాలకు చెందిన వారు రోడ్డు పక్కన ఆగి మాట్లాడుకుంటున్నారు. ఢీకొట్టిన లారీ వెనకాల ప్రశాంత్ తన వాహనాన్ని నిలిపాడు. మరో లారీ అదుపుతప్పి వెనుక నుంచి వచ్చి కారును, పక్కనే ఉన్న మరో కారును బలంగా ఢీకొట్టింది. దీంతో ప్రశాంత్ కారు ముందున్న లారీలో ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న శ్రావణి(30) అక్కడికక్కడే మృతి చెందగా, ప్రశాంత్‌కు, మరో కారులోని వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.అరగంట పాటు కష్టపడిన పోలీసులు లారీల మధ్యలో ఇరుక్కుపోయిన క్షతగాత్రులను బయటకు తీయడానికి పోలీసులు అరగంట పాటు శ్రమించారు. ప్రమాదం జరిగిన సమాచారం అందడంతో సమీపంలోని వినాయక నిమజ్జనం ప్రదేశం వద్ద ఉన్న సాగర్ సీఐ బీసన్న, ఎస్సై సంపత్ వెంటనే ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను బయటకు తీయడానికి అరగంట పాటు క్రేన్లతో శ్రమించారు. ఈ ప్రమాదం జరగడంతో రోడ్డుకు రెండు వైపుల రెండు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ అయింది.

# ఉల్లి ధరకు రెక్కలు

**సూర్యాపేట–నవభూమి:**ఉల్లి లేకుండా ఏ వంటకం రుచికరంగా ఉండదు. అవి లేకుండా కూరలు వండాలంటే ఎవరూ ఇష్టపడరు. ప్రస్తుతం వాటి ధర రోజురోజుకూ ఎగబాకుతోంది.రెండు నెలల క్రితం రూ.20 పలికిన ధర నేడు మూడింతలు పెరిగింది. ఉల్లి ధర కేజీ రూ.60 వరకు వ్యాపారులు విక్రయిస్తున్నారు. సామాన్యులు వీటిని కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా ఉంది. వీటి నియంత్రిణకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 367 మంది హోల్‌సేల్ వ్యాపారులు ఉన్నారు. వీరంతా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి జిల్లాకు ఉల్లిని దిగుమతి చేసుకుంటారు. ప్రతి వ్యాపారి నెలకు 20 నుంచి 30 టన్నుల వరకు ఉల్లిని దిగుమతి చేస్తారు. రవాణా ఖర్చులతోపాటు డిమాండ్ ఏర్పడటంతో ఉల్లికి ధర పెరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో ఉల్లి పంట సాగు ఎక్కడా చేపట్టరు. జిల్లాలోని హోల్‌సేల్ వ్యాపారులు ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రస్తుతం మహారాష్ట్ర, కర్ణాటకలో పంట సాగు తగ్గడంతోపాటు, వరదల కారణంగా ధరలపై ప్రభావం చూపుతోంది. దీంతో జిల్లాలోని హోల్‌సేల్ వ్యాపారులు అధిక ధరలకు కొనుగోలు చేసి దిగుమతి చేసుకుంటున్నారు. ఇక్కడికి వచ్చేసరికి రవాణా, ఇతర ఖర్చులు అధికమవుతున్నాయి.

ఉమ్మడి నల్గొండ జిల్లాకు దిగుమతి చేసుకున్న ఉల్లి పరిమాణం తక్కువగా ఉంటోంది. ప్రస్తుతం తెల్ల, ఎర్ర ఉల్లిగడ్డలు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. వీటిలో తెల్లరకం ఉల్లిగడ్డలు చిన్నవిగా ఉంటున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పంట మునిగిపోవటంతో కొరత ఏర్పడింది. దీంతో పెద్ద సైజు ఉల్లిగడ్డలు మార్కెట్‌కు రావటం లేదు. ఎర్ర ఉల్లిగడ్డ ఎక్కువగా వచ్చినా ప్రజలు తెల్లవాటినే కొనుగోలు చేస్తున్నారు.

# నల్గొండలో కలకలం..



**నల్గొండ –నవభూమి:** జిల్లా కేంద్రంలోని భారాస కార్యాలయాన్ని 15 రోజుల్లో కూల్చివేయాలని బుధవారం హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం..ఆ పార్టీ వర్గాల్లో కలకలం రేపింది.నెల రోజుల క్రితం మంత్రి కోమటిరెడ్డి పురపాలిక అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారాస కార్యాలయ అనుమతులపై చర్చించారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఆ పార్టీ కార్యాలయాన్ని కూల్చివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పురపాలిక అధికారులు భారాస జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్‌కు నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యాలయం కూల్చడం సరైంది కాదని, పురపాలిక అధికారులు అనుమతి ఇవ్వాలని కోరుతూ భారాస నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. కార్యాలయం నిర్మాణం చేపట్టిన తరువాత అనుమతి కోరడం ఏంటని హైకోర్టు ప్రశ్నించడంతో పాటు వారికి రూ.లక్ష జరిమానా విధిస్తూ 15 రోజుల్లో పార్టీ కార్యాలయం కూల్చాలని ఆదేశాలు జారీ చేసింది.దీనిపై నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి స్పందిస్తూ.. హైకోర్టు ఆదేశాలు స్వాగతిస్తున్నామని ప్రకటనలో తెలిపారు. హైకోర్టు తీర్పుపై అప్పీల్‌కు వెళ్తామని, అవసరమైతే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని, కూల్చేస్తుంటే చూస్తూ ఊరుకోమన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ కార్యాలయానికి అనుమతులు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. నిర్మాణాలు కూల్చడం కాదని నిలబెట్టడం నేర్చుకోవాలని సూచించారు.

# పూట గడిచేదెట్లా...!

**సూర్యాపేట –నవభూమి:** పదో తారీఖులోగా బ్యాంకు ఖాతాలో జమ కావాల్సిన వేతనాలు ఇంకా రాకపోవడంతో హోంగార్డులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రస్తుతం ఒక్కో హోంగార్డుకు ప్రభుత్వం నెలకు రూ.28 వేల వేతనాన్ని అందిస్తుంది. ఆగస్టు నెల పూర్తయి 18 రోజులు గడుస్తున్నా.. వేతనాలు చేతికి అందకపోవడంతో చాలా మంది పూట గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలలుగా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు పేర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల మంది విధులు నిర్వహిస్తుండగా.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 849 మంది విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో సుమారు 450 మంది హోంగార్డులు వివిధ కారణాలతో మృత్యువాత పడ్డారు. వీరి కుటుంబ సభ్యులకు తిరిగి కారుణ్య నియామకాలనూ చేపట్టడం లేదని వాపోతున్నారు. ఠాణాల్లో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ చాలా చోట్ల వీరి సేవలనే వినియోగించుకుంటూ నెట్టుకొస్తున్నారు. ప్రముఖులు, రాజకీయ నాయకుల పర్యటనలు, తదితర సమయాల్లో బందోబస్తుల్లో హోంగార్డులే ముందుంటారు. కొంత మంది అగ్నిమాపక శాఖ, జైళ్లు, ఎఫ్‌సీఐ శాఖల్లో డిప్యూటేషన్‌లో పనిచేస్తున్నారు. కష్టపడి ఉద్యోగం చేస్తున్నామని.. సకాలంలో వేతనాలు అందించాలని పలువురు హోంగార్డులు కోరుతున్నారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకపోవడంతోనే గత రెండు నెలలుగా హోంగార్డుల వేతనాలు ఆలస్యం అవుతున్నాయని ఓ పోలీసు అధికారి తెలిపారు.

